రాగం :　　తాళం :　　గానం :

రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం　　సంగీతం : కె. రామాచారి

# 113. ముద్దుముద్దు

ప ॥ ముద్దు ముద్దు గులాబీ పూలు విరిసే
పసి పాపల చిరునవ్వులు
కల్లాకపటం లేని ఆ హృదయాలు మంచితనం
నిండిన సిరివెన్నెల వెలుగులు ॥ ముద్దుముద్దు ॥

చ ॥1 చాచాజీ గుండెలపై విరబూసే సుమాలు
శాంతి నాదాలతో ఎగిరే విహంగాలు
చల్లని చిరునగవులు భువిలో హరివిల్లులు
ఆ చిన్ని పలుకులు మృదుమంజుల నాదాలు ॥ ముద్దుముద్దు ॥

చ ॥2 అమ్మ ఒడిని ఆటలాడి నాన్నతోటి పాటపాడి
ఇంతింతగ ఎదగాలి ఎంతో సాధించాలి
భరతమాత గుండెలోన చిరుదెవ్వెగ వెలగాలి
చాచానెహ్రూ కలలను మనం నిజం చేయాలి ॥ ముద్దుముద్దు ॥